గిరిజనులకు తప్పని తాగునీటికష్టాలు

వానకాలంలోనూ గిరిజనులకు నీటి కష్టాలు తప్పలేదు. పది హేను రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం మెడుకుంద్యా తండాలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కిలో మీటరు దూరంలోని చెరువు నుంచి తాగేందుకు నీటిని తెచ్చుకుంటున్నారు. చెరువు నీటిని వాడటం వల్ల పిల్ల లకు వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు సోకుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.
– వట్‌పల్లి

పట్టాల మధ్యలో మృత్యుంజయురాలు

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండ లంలోని ఓ తండాకు చెందిన గిరిజన మహిళ ఆదివారం సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నది. నవంద్గి (బషీరాబాద్) రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా.. వేగంగా గూడ్స్ రైలు దూసుకొచ్చింది. దీంతో గమనించిన ఆమె ధైర్యం చేసి పట్టాల మధ్యలో పడుకున్నది. రైలు వెళ్లిపోయాక పైకి లేచింది. దీంతో అక్కడ ఉన్న వారు ఆమె ధైర్యాన్ని మెచ్చుకున్నారు.
– బషీరాబాద్

మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచాలి

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

చిక్కడపల్లి, ఆగస్టు 25 : మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.వెయ్యి వేతనం 3వేలకు పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వంట కార్మి కలకు 10వేలు ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న రేవంత్‌రెడ్డి అమలుచేయ కుండా మోసగించారని మండిపడ్డారు. ధర్నాకు మల్కాజిగిరి ఎంపీ ఈటల మద్దతు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మాండ్లుచారి, ప్రధాన కార్యదర్శి బాబాయి, భా రతి, సంతోష, మంజుల, శేషన్న పాల్గొన్నారు.

మున్నూరుకాపుల మౌనదీక్ష

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన తమకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని మున్నూరు కాపు కుల స్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఆదివారం మౌనదీక్ష చేపట్టారు.
– మద్నూర్

డెంగ్యూతో యువకుడి మృతి

విషజ్వరంతో చిన్నారి..

రామారెడ్డి/కొత్తగూడ, ఆగస్టు 25: రాష్ట్రంలో డెంగ్యూ, విషజ్వరాల బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఆదివారం డెంగ్యూతో యువ కుడు, విషజ్వరంతో చిన్నారి మృతిచెం దారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు చెందిన చిలుక నరేశ్(28) ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడికి మూడ్రోజుల క్రితం జ్వరం రావడంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. పరిస్థితి విషమించగా హైదరా బాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ ఆదివారం మృతిచెందాడు. మహ బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం హనుమాన్‌తండాకు చెందిన భూక్యా రాజేందర్–సంధ్య దంపతుల కూతురు రూప(18 నెలలు)కు ఐదురోజుల క్రితం జ్వరం రావడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుం డగా మృతి చెందింది.

అమెరికాలో సూర్యాపేట జిల్లా వాసి మృతి

సూర్యాపేట, ఆగస్టు 25(ఆత్మ కూర్.ఎస్) : సూర్యాపేట జిల్లా ఆత్మ కూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ (39) అమెరికా లోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ప్రవీణ్ ఐదేండ్ల క్రితం టీచర్‌గా అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ప్రవీ ణ్‌కుమార్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో మునిగి మృతి చెందినట్టు అతడి భార్య కుటుంబ సభ్యులకు తెలిపింది.

నల్లగొండ దవాఖానలో మరో దారుణం

- డాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రసవంలోనే శిశువు మృతి!
- ప్రైవేట్‌కు తరలిస్తుండగా అడ్డగించి ప్రసవం చేసిన వైద్యులు
- డాక్టర్లు, నర్సుల నిర్లక్ష్యమేనంటూ బాధితుల ఆందోళన
- కుర్చీలో గర్భిణి ప్రసవం ఘటన మరువక ముందే..

మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు శ్రీలత భర్త రాజు

రామగిరి, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో మరో దారుణ ఘటన చోటుచేసుకు న్నది. కుర్చీలో గర్భిణి ప్రసవం జరిగిన విషయం మరువకముందే వైద్యులు, సిబ్బంది నిర్వాకంతో మరో మహిళ గర్భంలోనే శిశువు మృతిచెందింది. శ్రీలత భర్త రాజు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం గారకుంట పాలేనికి చెందిన చెరుకుపల్లి శ్రీలతను ప్రసవం కోసం కుటుంబ సభ్యులు శుక్రవారం నల్ల గొండలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసు కొచ్చారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు వైద్యులు పట్టించుకోకపోవడంతో ఆందో ళన చెందిన బాధితులు ప్రైవేట్ దవాఖానకు తీసు కెళ్తుండగా సిబ్బంది, డ్యూటీ డాక్టర్ అడ్డగించారు. హడావిడిగా రాత్రి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తుండగానే మగ శిశువు గర్భంలోనే మృతిచెందింది. సకాలంలో వైద్యం అందకపోవ డంతోనే శిశువు చనిపోయినట్టు బాధితులు ఆరో పిస్తూ ఆందోళనకు దిగారు. శిశువు శరీరంపై గాయాలున్నాయని, వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం ఇదే దవాఖానలో 'కుర్చీలోనే ప్రసవం' ఘటనకు సంబంధించి అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సంబంధిత డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దాంతో శనివారం డాక్టర్లు మూకుమ్మడిగా సెలవులు పెట్టడంతో వైద్య సేవలు కొనసాగలేదు. ఈ క్రమంలోనే శ్రీలత మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రావడం.. సరైన సమయంలో వైద్యం అందక పోవడం, ఆపరేషన్ చేస్తున్న క్రమంలో శిశువు మృతి చెందడంతో ఈ దవాఖాన పేరు మరోమారు చర్చల్లోకి ఎక్కింది. రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, దవా ఖాన ఎదుట ధర్నాకు దిగారు.

బాలికపై బాలుడి లైంగికదాడి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 25 : 16 ఏండ్ల బాలుడు.. 13ఏండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఈ ఘటన కుమ్రంభీం జిల్లా కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. డీఎస్పీ సదయ్య కథనం ప్రకారం.. ఆసిఫాబాద్‌కు చెందిన ఓ బాలుడు మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఓ బాలికతో స్నేహం చేసి ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఇటీవల వీడియోకాల్ చేసి నగ్నంగా కన్పిస్తూ మాట్లాడాలని కోరాడు. మొదట ఒప్పుకోని ఆ బాలిక తర్వాత అంగీకరించింది. ఆమె ఫోన్‌లో నగ్నంగా కన్పించగా స్క్రీన్ షాట్స్ తీశాడు. తరువాత ఆ ఫొటోలు చూపించి బ్లాక్‌మె యిల్ చేసి లైంగికదాడి చేశాడు. విషయం తెలుసు కున్న బాలిక తండ్రి 23న పోలీసులకు ఫిర్యాదు చేయగా, అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, ఇన్ చార్జి జువెనైల్ జస్టిస్ బోర్డు ఆసిఫాబాద్ కోర్టు ఎదుట హాజరుపర్చారు.

కోర్సుల వివరాలు వెల్లడిస్తున్న అంబేద్కర్ యూనివర్సిటీ నిర్వాహకులు

అంబేడ్కర్ వర్సిటీలో నాణ్యమైన విద్య

డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 25 : అంబేడ్కర్ వర్సిటీలో అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య అందుతుందని హైదరాబాద్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నైపుణ్య శిక్షణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్ సాల్మన్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశా లలో గల అంబేడ్కర్ యూనివర్సిటీ కరీంనగర్ ప్రాంతీయ అధ్య యన కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పడాల లక్ష్మణ్‌తో కలిసి ఆదివారం విలేకరులతో మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2024–25 విద్యా సంవత్సరానికి డిగ్రీ(యూజీ) బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో, పీజీ ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ, తది తర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31వ తేదీలోగా ఆస క్తిగల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని సూచించారు. వివరాలకు www.braouonline.in, www.braou.ac.in లలో చూడ వచ్చన్నారు.

విద్యార్థులు ఫీజు చెల్లించాలి

ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని యూనివర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. డిగ్రీ, పీజీ పూర్వవిద్యార్థులు రెండు, మూడో సంవత్సరంలో సకా లంలో ఫీజులు చెల్లించ లేకపోయిన వారు 2015–16 నుంచి 2023–24 వరకు అడ్మిషన్లు పొందినవారు ఉంటే ఫీజులు చెల్లిం చేందుకు ఈ నెల 31 వరకు గడువు ఉందని సూచించారు.

దెబ్బతిన్న పిన్ ఇన్సులేటర్

రేకుర్తిలో 2గంటల పాటు నిలిచిన కరెంట్ సరఫరా

పాత వాడలో దెబ్బతిన్న పిన్ ఇన్సులేటర్

ముకరంపుర, ఆగస్టు 25 : నగరంలోని రేకుర్తిలో ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి ఏడు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు వర్షం కురుస్తుండడంతో సమస్య ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు విద్యుత్ సిబ్బంది రాత్రి వరకు శ్రమించాల్సి వచ్చింది. విద్యుత్ లైన్ల వెంట పెట్రోలింగ్ నిర్వహించారు. చివరకు పాత వాడ సమీపంలో పిన్ ఇన్సులేటర్ దెబ్బతిన్నట్లుగా గుర్తించి వెంటనే మార్చారు. అప్పటి వరకు సుమారు రెండు గంటలకు పైగా వినియోగదారులు చీకట్లో ఇబ్బంది పడ్డారు. గాలి వీచినా, చిన్నపాటి వర్షం కురిసినా స్థానికంగా ఇక్కడ విద్యుత్ సరఫరా నిలిచి పోతున్నది. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పది సార్లకు పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమస్యను గుర్తించి శాశ్వత పరిష్కారం చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

మీట నొక్కితే మీటర్ గుట్టు రట్టు

- టెస్ట్ ల్యాబ్‌కు అధునాతన సెమీ అటోమేటిక్ టెస్ట్ బెంచ్
- ఒకేసారి 20 మీటర్లకు వివిధ రకాల పరీక్షలు
- ఇకపై మీటర్ టెస్టింగ్ మరింత వేగవంతం
- అత్యంత ఖచ్చితత్వంతో ఫలితం
- వినియోగదారులకు మెరుగైన సేవలు

కొత్తగా ఏర్పాటు చేసిన సెమీ ఆటోమేటిక్ టెస్ట్ బెంచ్

ముకరంపుర, ఆగస్టు 25 : వినియోగదారులు వాడు కున్న విద్యుత్ యూనిట్లను లెక్కించడంలో విద్యుత్ మీటర్ కీలకం. రీడింగ్ ఆధారంగానే విద్యుత్ సంస్థకు బిల్లుల రూపంలో ఆదాయం సమకూరుతుంది. సాంకే తిక సమస్యలు, మానవ తప్పిదాలతో మీటర్లలో తలెత్తే లోపాలను నిర్ధారించేందుకు ఎమ్మార్టీ(ఎల్టీ) విభాగం మీటర్ల టెస్టింగ్ నిర్వహిస్తోంది. ఇప్పటికీ మూడు దశా బ్దాల క్రితం ఏర్పాటు చేసిన మాన్యువల్ టెస్ట్ బెంచ్ పైనే ఆధారపడి మీటర్ టెస్టింగ్ చేస్తున్నారు. కొద్ది నెలల క్రితం కరీంనగర్ సర్కిల్ కార్యాలయ పరిశీలనకు వచ్చిన సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి ఎమ్మార్టీ(ఎల్టీ)లో మీటర్ టెస్టింగ్ ల్యాబ్‌లో మరో కొత్త టెస్టింగ్ మిషన్ అవసరం గురించి అధికారులు విన్నవించారు. ఈ మేరకు అధు నాతన సాంకేతికతతో 'సెమీ ఆటోమేటిక్ టెస్ట్ బెంచ్'ను ఏర్పాటు చేసి, ప్రారంభించారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో మొదట ఇక్కడే అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా మీటర్లలో సూక్ష్మస్థాయి లోపాలను సైతం అత్యంత ఖచ్చి తత్వంతో వేగంగా గుర్తించి మీటరు గుట్టు తెలిసి పోతుంది. తద్వారా వినియోగదారుడికి సత్వర సేవలు అందించడంతో పాటు సంస్థకు లాభం చేకూరనుంది.

సెమీ ఆటోమేటిక్ టెస్ట్ బెంచ్ ప్రత్యేకత

కరీంనగర్ సర్కిల్‌లోని ఎమ్మార్టీలో సెమీ ఆటోమేటిక్ టెస్ట్ బెంచ్‌ను సుమారు రూ.40 లక్షలతో ఏర్పాటు చేశారు. జిల్లా స్టోర్స్‌కు సరఫరా అయ్యే విద్యుత్ మీటర్ల తోపాటు వినియోగదారుల మీటర్లను సైతం ఇక్కడే పరీ క్షిస్తారు. 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన టెస్ట్ బెంచ్‌కు ఒకే స్కాన్ హెడ్ ఉంది. దీంతో ఒక్కో మీటర్‌ను మాన్యు వల్‌గా టెస్ట్ చేయాల్సి వచ్చేది. దీనికి కరెంట్ రేంజ్ 10 ఆంప్స్ మాత్రమే ఉంది. కొత్తగా అందుబాటులోకి వచ్చిన సెమీ ఆటోమేటిక్ టెస్ట్ బెంచ్‌పై ఒకేసారి 20 మీటర్లకు వివిధ రకాల పరీక్షలు చేయవచ్చు. ఈ మిష న్‌కు కరెంటు రేంజ్ 100 ఆంప్స్ ఉంది. వివిధ పవర్ ఫ్యాక్టర్లలో మీటర్ పనితీరును పరీక్షించవచ్చు. గతంలో ఒక్కో మీటర్‌ను పరీక్షించాల్సి వచ్చేది. దీనికి సమయం ఎక్కువ తీసుకునేది. వినియోగదారుల సేవల విషయం లోనూ ఆలస్యమయ్యేది. కొత్తగా అందుబాటులోకి వచ్చిన సెమీ ఆటోమేటిక్ టెస్ట్ బెంచ్‌తో సమయం కలిసి రావడంతోపాటు మీటర్ల టెస్టింగ్ వేగంగా పూర్తి చేసి, వినియోగదారుడికి సత్వర సేవలు అందించే వీలుంది. దీనిపై సోలార్ మీటర్లను సైతం చాలా సులభంగా పరీ క్షించవచ్చు.

పనితీరు ఇలా..

గృహ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సంస్థ సింగిల్ ఫేజ్ (30 ఆంప్స్), త్రీఫేజ్ విద్యుత్ (80 ఆంప్స్) మీటర్లు బిగిస్తుంది. సాధారణంగా మీటర్లలో తలెత్తే సాంకేతిక సమస్యలతో రీడింగ్ ఆగిపోవడం, సరిగా కనిపించకపో వడం, మీటర్లు కాలిపోవడం, రీడింగ్ జంప్, రీడింగ్ బ్యాక్ రావడం, క్రీపింగ్(అసాధారణ రీడింగ్ నమోదు), ఫేజ్ డౌన్, విద్యుత్ వినియోగం తక్కువగా ఉన్నా అధి కంగా బిల్లు రావడం వంటి సమస్యలు ఉత్పన్నమవు తాయి. ఇవే కాకుండా మానవ ప్రమేయంతో జరిగే సీల్ ట్యాంపరింగ్, మీటర్ బైపాస్ వంటి తప్పిదాలను సులు వుగా పట్టేస్తుంది.

ఏఈ ద్వారానే మీటర్ టెస్టింగ్

వినియోగదారులు తమ మీటర్లలో గుర్తించిన సాంకే తిక సమస్యను ముందుగా సంబంధిత సెక్షన్ ఏఈకి తెలి యజేస్తే.. సిబ్బంది మీటర్ పనితీరును పరిశీలిస్తారు. వారి పరిశీలనలో ఏదైనా సమస్య ఉన్నట్లు గుర్తిస్తే సంబంధిత మీటర్‌ను టెస్టింగ్ ల్యాబ్‌కు పంపిస్తారు. ఇందుకోసం సంస్థ నిర్దేశించిన విధంగా సింగిల్ ఫేజ్ మీటర్‌కు ఒక్కోదానికి రూ.150, త్రీఫేజ్ మీటర్‌కు రూ.400ల మొత్తాన్ని ఎమ్మార్టీ డీఈ పేరిట డీడీ రూపంలో లేదా ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. సంబంధిత సెక్షన్ ఏఈ మీటర్‌ను ఎమ్మార్టీ ల్యాబ్‌కు అందజేస్తారు. సంబంధిత స్టాఫ్, వినియోగదారుడి సమక్షంలో టెస్టింగ్ నిర్వహించి, రిపోర్టు అందజేస్తారు. మీటర్‌లో సాంకేతిక తప్పిదం ఉన్నట్లు నిర్ధారిస్తే కొత్త మీటర్ బిగిస్తారు.

వినియోగదారుడికి మేలు ఇలా..

గృహ విద్యుత్ వినియోగదారులు తక్కువ విద్యుత్ వినియోగించినా బిల్లు అధికంగా రావడం వంటి సమస్య ఉంటే నేరుగా సంబంధిత ఏఈని సంప్రదించి సమస్య తెలియజేయాలి. ఈ మేరకు ల్యాబ్‌లో సంబం ధిత సర్వీసు మీటర్‌కు పరీక్ష నిర్వహిస్తారు. మీటర్‌లో నమోదైన రీడింగ్ డేటా ఆధారంగా బిల్లును పరిశీలి స్తారు. ఒక వేళ మీటరులో సాంకేతిక సమస్యతోనే తప్పిదం జరిగినట్లు తేలితే సంబంధిత ఈఆర్వో ద్వారా బిల్లు పరిశీలిస్తారు. వినియోగదారుడు అప్పటికే బిల్లు చెల్లిస్తే, ఎక్కువ చెల్లించిన మొత్తాన్ని తిరిగి సదరు యజ మాని సర్వీసుకు సర్దుబాటు చేస్తారు.

అత్యంత కచ్చితమైన ఫలితం

మీటర్ టెస్టింగ్ ల్యాబ్ లోని పాత టెస్ట్ బెంచ్ మిషన్‌తో పోల్చితే కొత్తగా అందుబాటులోకి వచ్చిన సెమీ ఆటోమేటిక్ టెస్ట్ బెంచ్ అడ్వాన్స్ టెక్నాల జీతో రూపొందింది. ఒకే సారి 20 మీటర్లకు వివిధ రకాల పరీక్షలు చేయవచ్చు. అత్యంత కచ్చితమైన ఫలితం వస్తుంది. సాంకేతిక లోపాలతోపాటు సూక్ష్మ లోపాలను నిర్ధారించే వీలుంది. వినియోగ దారులకు వేగంగా సర్వీస్ చేయవచ్చు.
- పీ శ్రీనివాస్, ఏడీఈ(ఎమ్మార్టీ)

రాష్ట్రస్థాయి యోగాలో చాంపియన్‌గా నిలవాలి

- జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌సింగ్
- ముగిసిన జిల్లాస్థాయి యోగాసన క్రీడా పోటీలు

ప్రతిభ చాటిన మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న యోగా సంఘం అధ్యక్షుడు రవీందర్‌సింగ్

కొత్తపల్లి, ఆగస్టు 25 : హైదరాబాద్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో జిల్లా క్రీడాకారులు చాంపియన్‌గా నిలిచి కరీంనగర్ కీర్తి పతాకాన్ని ఎగు రవేయాలని యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సర్దార్ రవీందర్‌సింగ్ ఆకాంక్షించారు. కరీంనగర్ జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరుగుతున్న జిల్లాస్థాయి యోగాసన క్రీడా పోటీలు ఆదివారంతో ముగిశాయి. సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో జాతీయస్థాయి యోగా పోటీలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నా మని, ఈ బాధ్యతలను కరీంనగర్‌కు వచ్చే విధంగా చూడాలని రాష్ట్ర సంఘాన్ని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్దారెడ్డి, ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, యోగా కోచ్‌లు వీ కిష్టయ్య, రామకృష్ణ, మల్లే శ్వరి, స్వరూప, చారి, ఆనంద్ కిశోర్, తదితరులు పాల్గొన్నారు. 8 సంవత్సరాల నుంచి 45 సంవత్స రాల పైవయసు విభాగం వరకు బాలబాలికలకు, పురుషులకు, మహిళలకు వేరు వేరుగా పోటీలను నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను సరూర్ నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు ఎంపిక చేశారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC కంటీజ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్
PVR పీవిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టేజ్ ఫ్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
PVR ఎస్ఆర్ ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
Cinepolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX ఫస్ట్‌నైట్ మాల్ - కూడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
PRISM మాల్ - గచ్చిబౌలి
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడీఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
AMB ఎఎంటిఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
SVC శ్రీలక్ష్మి & ఇంద్రజాగేంద్ర - కర్ణన్‌మార్కెట్
తారకరామ - కాచిగూడ
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN రాధిక - కాప్రా
ASIAN సినీఫ్లెక్స్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MAYFLER విజయలక్ష్మి - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
షా కాంప్లెక్స్ - చింతల్
జెపి ఎ/సి - చందానగర్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ముక్తాసెన్సేషన్ - ఖైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
వైజయంతి ఎ/సి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అలంకార్ - లంగర్‌హౌస్
విజేత 70 ఎ/సి - బోరబండ
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ ఎ/సి - బాలాపూర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
ముక్తా 35 ఎ/సి - అబిడ్స్
సాయిపూజ - సూరారం
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
స్వప్న ఎ/సి - కాటేదాన్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గణేష్ ఎ/సి - శంషాబాద్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పీవిఆర్‌యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ASIAN శ్రీదేవి మూల్ - హన్మకొండ
SVC మహాకాళి - మహబూబాబాద్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
భవాని ఎ/సి - కాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ ఎ/సి - పరకాల
ASIAN రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు

ఖమ్మం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
శ్రీసాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర - మణుగూరు
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర

కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తశ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
యస్.ఆర్ శ్రీనివాస - మంథని
ఏషియన్ సాయి కృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్

నిజామాబ